★

జరిగిన కథ

కళాశాల విద్యార్థి ఈశ్వరరావు భగ్న ప్రేమికుడు. ఆత్మహత్య చేసుకొన్నాడు. ఇందుకు అదే కళాశాల విద్యార్థిని రాజేశ్వరి బాధ్యురాలని అపోహపడ్డారు విద్యార్థులు. రాజేశ్వరి ఇంటిమీద దాడి జరిపారు. యవ్వనంలో దగాపడినది రాజేశ్వరి తల్లి తులసమ్మ. మగజాతి పట్లు రాజేశ్వరి ద్వేషం పెంచుకొనడానికి అది కారణమైంది. విద్యార్థుల దండయాత్ర నుంచి రాజేశ్వరిని, తులసమ్మను కాపాడాడు పోలీసు సూపరింటెండెంటు రాజారాం. రాజేశ్వరికి పెళ్ళి చేయడానికి తులసమ్మ తాపత్రయ పడుతున్నది. తల్లి జీవితం సరిదిద్దాలని రాజేశ్వరి సంకల్పించింది. దుండగులు దౌర్జన్యం చేయబూనితే, అందరికి జీవితంలో మరవలేని పాఠం నేర్పింది రాజేశ్వరి.

★

(క్రిందటి సంచిక తరువాయి)

8

ఇంటర్‌మీడియేట్ రిజల్టు వచ్చాయి. పేపర్ తీసుకొని సుశీల కార్లో రాజేశ్వరి ఇంటిముందు దిగి ఇంట్లో కొచ్చింది, ఒక రోజున పొద్దున్నే.

సుశీల సంతోషంగా రాజేశ్వరిని కౌగలించుకొని గిరగిరా తిప్పుతూ, "నీవూ, నేనూ, కమలా ఫస్టు క్లాసులో పాసయ్యాము. ఇక డాక్టర్లవడమే తరువాయి" అంటూ సంతోషంగా చెప్పింది.

తులసమ్మ సంతోషంతో పొంగిపోయి ఇద్దరినీ కుర్చీలో కూర్చోబెట్టి, చెరో కప్పు కాఫీ ఇచ్చింది. ఇద్దరూ కాఫీ తాగారు.

"ఇక కమల ఇంటికి పోదాం పద" అన్నది రాజేశ్వరి. ఇద్దరూ కారెక్కి బయలుదేరారు.

కమల అన్న పిల్లలో రాజేశ్వరికి స్నేహం చిత్రంగా ఏర్పడింది. ఆమెకూ బాడిగార్డుండటంవల్ల కొడద కలిగింది. వారు కొన్నాళ్ళకు క్షుతిమించారు. కొన్నాళ్ళు భరించింది కమల. తరవాత రాజేశ్వరికి రఘూన్నీ లక్ష్మీబాయి అనే బిరుదు లావడంతో, కమల రాజేశ్వరిని తన కీ కుర్రాళ్ళ బెడద తప్పించమని వేడుకొంది. సరేనని ఒక రోజున కమలను ముందు పెట్టుకొని, రాజేశ్వరి ఒక ముప్పై గజాలు వెనకగా నడుస్తున్నది. ముగ్గురు కుర్రాళ్ళు కమల వెంబడివడి ఆమె అందంగా ఉన్నదని అన్యాపదేశంగా పెద్దగా వర్ణిస్తున్నారు. పాపాత్రుగా రాజేశ్వరి వారి వద్దకు పరుగు పరుగున పోయి, "ఏమిట్రా కూస్తున్నారు?" అన్నది.

వాళ్ళు వెనుదిరిగి రాజేశ్వరినీ, ఆమె చేత ఉన్న నల్లటి అడుగు వెడల్పున్న హాండ్ బాగ్‌ను చూచి, "అమ్మ బాబోయ్! రఘూన్నీ లక్ష్మీ!" అని విభ్రాంతిగా పరుగెత్తారు.

రాజేశ్వరికి రఘూన్నీ లక్ష్మి అని పేరు అతుక్కొనిపోయింది.

ఆ పేరులో పిలిస్తే రాజేశ్వరికి కోపం రావడం లేదు. ఎందుకంటే ఎవడా మాట అన్నా, రాజారాం గుర్రుకొస్తాడు.

అప్పటినుండి కమల సుశీలకు, రాజేశ్వరికి ఫ్రెండ్ అయింది.

సుశీల, రాజేశ్వరి కారును డ్రైవ్ చేసుకొంటూ వెళ్ళారు. వాళ్ళిద్దరికీ కమల ఇల్లు తెలియదు. అయినా, అడ్రస్ కముక్కొని వాకబుచేసుకొంటూ వెళ్ళి కమల ఇంటిముందు దూరారు.

కమల ఉండే ఇల్లు చిన్న పెంకుటిల్లు. సామాన్య మధ్యతరగతి కుటుంబీకులది.

సుశీల, రాజేశ్వరి ఇంట్లో కెళ్ళారు. అక్కడ ఒక వ్యక్తి కూర్చుని ఉన్నాడు. "ఏమండీ! కమల ఉండే తిక్కడేనా?" అని అడిగారు.

ఆయన జవాబు చెప్పకుండా పరధ్యానంలో మునిగి ఉన్నాడు.

మళ్ళీ ప్రశ్నించారు స్నేహితురాళ్ళిద్దరూ.

ఆయన ఉలిక్కిపడి, "ఎవరూ ... ఏం కావాలి?" అని గొణిగాడు.

ఇంతలో లోపలినుండి ఒక మధ్య వయస్సు స్త్రీ వచ్చి ఆయనతో— "ఏమిటా గొణుగుడు? ప్రశ్నలకు సమాధానం చెప్పలేరా? ఎందుకు ఎదురుగా ఇంట్లో ఉన్నది?" అని ఆ వ్యక్తిపై విరుచుకొని పడింది.

ఆయన నిర్లిప్తమైన కంఠంతో ఆ పిల్లల వంక చూచాడు.

"ఎవ రమ్మా మీరు?" అడిగింది ఆ స్త్రీ.

"మేమండి...నేను రాజేశ్వరిని. ఇది సుశీల. ఇద్దరం కమల క్లాస్‌మేట్సుం. మేం ముగ్గురం ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యాము" అన్నది రాజేశ్వరి.

"నా తల్లీ, నా తల్లీ! నీవు రాజేశ్వరివా? రా, అమ్మా, రా. నిన్ను తలుచుకొని రోజు లేదు ఈ ఇంట్లో ఈ నడుమ" అంటూ వాళ్ళిద్దరినీ లోపలి కాహ్వానించి, కుర్చీలు వేసి కూర్చోపెట్టింది.

"కమల స్నేహం చేస్తున్నది. కూర్చోండమ్మా" అని ఆమె లోపలి కెళ్ళింది. ఆమె కమల తల్లి అని, వాకిట్లో కూర్చున్నాయన తండ్రి అని గ్రహించారు.

పిల్లలు ఫస్టు క్లాసులో పాసైనారని తెలిసి వాకిట్లో ఆయన ఇంట్లోకి వచ్చాడు. కమల కూడా వచ్చింది.

కమల — "వీరు మా నాన్నగారు—రఘురామయ్యగారు. ఇందాక మీతో మాట్లాడింది మా అమ్మ దుర్గాంబ. వాళ్ళు నిమల— నా చెల్లెలు; రాము, ప్రసాద్ నా తమ్ముళ్ళని అందర్నీ పరిచయం చేసింది.

రఘురామయ్య కమలను నెత్తిమీద చేయివేసి నిమిరి, "నా తల్లీ! నీవు ఫస్టు క్లాసులో పాసయ్యావట. నా తల్లి బంగారు తల్లి" అని ముద్దు చేశాడు.

"అలా చింతచెట్టు లాగా నిలబడతా రేమండీ? ఇంటికి కన్నెముత్తైదువులొస్తే అన్నీ వూలా వండ్లూ ఇద్దామన్న జ్ఞానమే లేదు. పోయి పట్టుకురండి" అని దుర్గమ్మ మొగుణ్ణి మందలించింది.

"మరి సంచీ, డబ్బులూ ఇవ్వు" అన్నాడు రఘురామయ్య.

"ఖర్మ! ఒక్క పని లోపి చావదు ఈయనకి" అని సణుక్కుంటూ, దుర్గమ్మ లోపలి కెళ్ళి ఒక సంచీ, డబ్బులూ రఘురామయ్య కీయగా, వాటిని పట్టుకొని ఆయన వెళ్ళాడు.

"ఆఁ. అమ్మాయిలూ! మీరు మా ఇంట్లో తింటారో, తినరో తెలియదు. మంచి ఉప్మా చేశాను."

"అదేమిటండీ అలా అంటారు! ఎందుకు తినం?" ఆశ్చర్యంగా అడిగింది రాజేశ్వరి.

"మా రిద్దరూ మా కంటే పెద్ద కులాల వారు కదా? మా ఇంట్లో టిఫిన్ తింటారా?" అన్నది దుర్గమ్మ.

"అమ్మా! వాళ్ళ కవేమీ పట్టింపులు లేవు. ఎప్పుడైనా టిఫిన్ కాలేజీకి తీసుకు వెళితే, నాది కాస్త బాగుంది బాగుందని పెరుక్కుని తింటారు."

"అవునండోయ్. మీ కా అనుమానం ఏమీ అక్కర్లేదు. నేరుగా—ఉండిపొమ్మంటే భోజనానికి కూడా తయారు" అంది సుశీల.

దుర్గమ్మ ముఖం చేటంత చేసుకొని ముగ్గురికీ ఉప్మా, కాఫీలు ఇచ్చింది.

ఇంతలో రఘురామయ్య వచ్చి పూలు పండ్లు సంచీ దుర్గమ్మ చేతి కిచ్చాడు. దుర్గమ్మ వాటిని రాజేశ్వరి, సుశీల కిచ్చింది.

తరవాత ముగ్గురూ సుశీల ఇంటి కెళ్ళారు కార్లో.

సుశీల ఇంటికి చేరగానే రాజారాం సుశీలకూ, రాజేశ్వరికీ కంగ్రాచులేషన్స్ చెప్పాడు. వా రిద్దరూ రాజారాంకు థాంక్స్ చెప్పారు.

"అయితే, ఝాన్సీ లక్ష్మీదేవిగారు ఫస్టు క్లాసులో పాసయ్యారన్న మాట" అన్నాడు రాజారాం తండ్రి శేషాద్రి. అంతలోనే ఆయన భార్య నరోజని వచ్చి, "మరేమి టనుకున్నారు మా రాజేశ్వరి అంటే? చూడండి, మార్కులు కూడా తాలా వచ్చి ఉంటాయి" అని భర్త మాటలకు సమాధానం చెబుతూ, ముగ్గురు పిల్లలను అప్పాయించి కూర్చోబెట్టింది.

"పిన్నిగారూ! టిఫిన్ గిఫిన్ అని మమ్మల్ని బాధించకండి. ఇప్పుడే కమల ఇంట్లో కుతికెలదాకా తిని వచ్చాము. ఇక చోటు లేదు. తప్పదు అంటే కానీ కాఫీ ఇవ్వండి" అన్నది నవ్వుతూ రాజేశ్వరి.

"టిఫిన్ తినకపోతే పోనీ. ఈ రోజు మా ఇంట్లో భోజనం చేయాలి రాజేశ్వరి, కమలలు" అన్నాడు శేషాద్రి.

"నేను రెడీ" అన్నది రాజేశ్వరి.

"నేనూ రెడీయే" అన్నది కమల.

"నేనూ రెడీయే" అన్నది సుశీల. అంతా విరగబడి నవ్వారు.

"ఆఁ. అమ్మాయిలూ! నెక్స్టు ఏం చెయ్య దలచుకొన్నారు?" అన్నాడు రాజారాం.

"అన్నయ్యగారూ! ఈ రోజు భోజనం ట్రైన్ దాకా మీ ఇంట్లో ముగ్గురం గలభా చెయ్యదలచుకొన్నాం. భోజనా లయ్యాక మీ కారు తీసుకొని ఊరంతా తిరగ దలచుకొన్నాం. రాత్రి భోజనం ఎక్కడో ఇంకా మాకు తెలియదు. సినిమాలు చూచుకొని అర్ధరాత్రికి వస్తాం. మా పడకలు కూడా మీ ఇంట్లోనే. ఈ రోజు మేం ముగ్గురం ఒక కంచంలో తిని, ఒక మంచం మీద పడుకుందా మనుకున్నాం" అన్నది రాజేశ్వరి.

"అది సరే. తరవాత ఏం చెయ్య దలచుకొన్నారు?"

"అబ్బా! మళ్ళీ కాలేజీలు తీసేదాకా వాటిని జ్ఞాపకం చెయ్యకండి. మీకు దణ్ణం పెడతాను" అంది రాజేశ్వరి.

"ఒ. కే." అన్నాడు రాజారాం.

"అన్నయ్యగారూ! మరి మొన్న వచ్చిన పెండ్లి సంబంధం ఏం చేశారు? పిల్ల నచ్చిందా!"

"ఏదీ! ఇంకా ఏం అనుకోలేదు, రాజేశ్వరీ! ఒక్క ఫోటో చూడగానే ఏం చెప్పగలం?"

"అవు ననుకోండి. అందుకే పెళ్ళి చూపులకు మా ముగ్గుర్నీ ముందు పంపండి. మా కమిటీ అమోదించాకే మీరు వెళ్ళి చూడాలి."

"చచ్చాం. నీవు కమిటీలో చేరితే ఇక వాకు పెళ్ళయినట్లే!" నవ్వాడు రాజారాం.

"ఏమంటి! మరి అంత తొందరైతే ఎలాగా? డి. ఎస్. పి. కి కాబోయే భార్య అంటే ఎంత హుందాగా ఉండాలి? ఎన్ని ధైర్యసాహసా లుండాలి?"

"అది సరేగాని, రాజేశ్వరీ, పోయిగా బి. ఎ., ఎమ్. ఎ. పాసై ఐ. పి. ఎస్. కు పోరాదూ? నీవు డి. ఎస్. పి. గా ఉంటే జిల్లాలోని రౌడీలంతా పాడలి చస్తారు."

"ఏమిటోనండి, అన్నయ్యగారూ! నా కా దృష్టే లేదు. ఎంతసేపూ డాక్టర్ అవుదామనే నా కోరిక. కానీ, మా అమ్మ బి. ఎస్ సి. లో చేరమంటుంది."

శేషాద్రి అందుకున్నాడు: "నో, నో. నీవు మెడిసిన్ చదువు. నీ వెలాగూ స్కాలర్‌షిప్ సంపాదించుకొన్నావు గదా ఇంటర్‌లో? మెడిసిన్ చదివితే ఆ వచ్చే స్కాలర్‌షిప్ నీ చదువు ఖర్చులకు పోను ఇంకా చాలా మిగులుతుంది. యు మస్ట్ స్టడీ మెడిసిన్. మేం పెద్దవాళ్ళమైతే నీ నర్సింగ్ హోమ్‌లో చేరుదామని మా ఆశ."

"అదేమిటండీ! సుశీల కూడా డాక్టర్ అవుతుంది గదా?" అంది రాజేశ్వరి.

"దాని మొహం. అది డాక్టర్ అయినా దాని దగ్గర మందు తీసుకోను. అసలే అది మతిమరుపు పట్టి. మొన్న తలనొప్పి మాత్రం తెమ్మంటే కడుపునొప్పిమాత్ర తెచ్చి ఇచ్చింది."

సుశీల కోపంగా తండ్రివంక చూస్తూంటే అంతా గోలగా నవ్వారు. సరోజని కాఫీలు తేగా అందరూ తాగారు.

"మరి నీవు కూడా డాక్టర్ వేనా, అమ్మా?" అన్నాడు శేషాద్రి, కమల వంక చూచి.

"లేదండి. నేను వైద్యం చదువను. అందరూ డాక్టర్లైతే ఎలాగా? నేను ఎమ్. ఎస్ సి. చదివి ఈ డాక్టర్లు వాడుకోవడానికి కొత్త మందులు కనిపెడతాను" అంది కమల.

"వెరీ గుడ్, వెరీ గుడ్! అసలు నన్నడిగితే నీ కైనే నీళ్ళదానికంటే మంచిదంటాను. అసలు ఈ వాడు వైద్య శాస్త్రంలో ఖ్యాతి అంతా సైంటిస్టులకే వెందాలి కాని, డాక్టర్లకు గాదు. నేటి డాక్టర్లు గ్లోరిఫైడ్ కంపౌండర్సే. ఆ కాంపౌండింగ్ కూడా రెడీమేడ్‌గా చేయబడిన టాబ్లెట్స్‌ను గుర్తుపెట్టుకొంటే చాలు డాక్టర్లు."

శేషాద్రి ముక్కుకు కమల వెలిగిపోతున్న ముఖంలో సుశీల, రాజేశ్వరీల వంక చూడగా, వాళ్ళు ఉక్రోషంగా శేషాద్రితో వాదనలు పెట్టుకొన్నారు. డాక్టర్లు గొప్పా, సైంటిస్టులు గొప్పా అనే వాగ్వాదంలో అందరూ పాల్గొని ఒక గంట వాదించుకొని, ఎటూ తేలక పోగా వాదాన్ని ఆపేశారు.

కమల, రాజేశ్వరి, సుశీల ఒక గదిలోకి పోయి కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకొంటున్నారు.

"ఏయ్, కమలా! నీవుకూడా మెడిసిన్‌లో చేరవే. ముగ్గురం పోయిగా డాక్టర్లమవుదాం" అన్నది సుశీల.

"మెడిసిన్ అంటే నాకూ కోరికే. కానీ, ఏం చేసేది? మా అమ్మ ఒప్పుకోదు. త్వరగా పెండ్లి చేసి తోలేద్దామంటుంది."

"మరి మీ నాన్నేమంటారు?" అడిగింది రాజేశ్వరి.

"మా నాన్న అభిప్రాయాలకు మా ఇంట్లో ఒక విలువ లేదు. నే నేం చెప్పినా వరేనంటాడు కానీ, మా అమ్మ మాటే సాగేది మా ఇంట్లో."

"అదేమిటే! ఈ మగాళ్ళంతా ఆడవాళ్ళను రాచి రంపాన పెడుతుంటారు గదా?" ఆశ్చర్యంగా అడిగింది రాజేశ్వరి. ఆడరికూడా మగవాణ్ణి రాచి రంపాన పెట్టడం ఆమెకు కొత్త.

"మా ఇంట్లో ఆ బెడదేం లేదు. మా అమ్మకు సమాన హక్కులే కాదు, సర్వ హక్కులూ ఉన్నాయి. మా తాత ఆస్తి అంతా అమ్మ పేర రాసేశాడు. మా నాన్న చేసే టీచరు ఉద్యోగం జీవితంకూడా మా అమ్మ ఒకటో తారీఖున వసూలు చేస్తుంది. ఉద్యోగానికి పోవడం, లేకుంటే పేకాడడం మా నాన్న పని. మా నాన్న పేకాట వ్యసనం చూచే మా తాత ఆస్తి అంతా మా అమ్మ పేరున రాశారు. ఇంట్లో అధికారం అంతా అమ్మదే" అన్నది కమల.

రాజేశ్వరి విడ్డూరంగా చూచింది కమలను. "అయితే, మీ నాన్న మీ అమ్మను కొట్టి ఆస్తి లాక్కోలేదా?"

నవ్వుగా నవ్వింది కమల. "మా నాన్నా? అమ్మను కొట్టడమే! ఎక్కడా అవకండి. అమ్మే అప్పుడప్పుడు నాన్నను మొట్టికాయ లేస్తూంటుంది. మా నాన్న పావలా, అర్ధా ఇమ్మని అమ్మను బతిమాలుతుంటాడు. నాలుగుసార్లు లేదు పొమ్మని, బదో సారి ఇస్తుంటుంది. నేను కాలేజీలో చేరాక ఆయన అదృష్టం బాగుపడింది. నా దగ్గర డబ్బులు తీసుకుంటాడు. ఇద్దరం కలసి అమ్మకు తోకరా చేస్తుంటాము. కాలేజీ ఫీజులో, పుస్తకాల నోట్సు ధరలలో కమీషన్ కొడుతూంటాము, ఇద్దరం కుమ్మక్కై. అదీ ఒక కారణం నాన్న నన్ను చదువుకోమనటానికి."

సుశీల వికారంగా ముఖం పెట్టింది. రాజేశ్వరి తాలిగా, ఆశ్చర్యంగా కమల వంక చూస్తూంటే రాజేశ్వరి హృదయంలోని పురుష ద్వేష జలాశయాని కున్న ఆనకట్ట కొక పెద్ద క్రాక్ ఇచ్చింది. తటాలున రాజేశ్వరి తన తండ్రిని తలుచుకుని ఆనకట్టకు తన మనస్సులో రిపేరు చేసుకున్నది.

సుశీల అడిగింది రాజేశ్వరిని: "రాజా! నీ వంగలేమిటి?"

"నేను మెడిసిన్ చదువుతాను."

"మరి మీ అమ్మ పెండ్లి సంబంధాలు చూస్తున్నది గదా? నా కాశ్చర్యం వేస్తుంది, రాజా! ఝాన్సీలక్ష్మీబాయి లాటి నీవు మీ అమ్మ అలాటి రెండో పెళ్ళి సంబంధాలు చూస్తూంటే ఎలా ఓర్చుకోగలుగుతున్నావే?"

"చూడనీవే. మనం చేసుకుంటే కదా! అదీకాక అలా అమ్మను చూడనీయడంలో ఒక వెడియా ఉంది."

"ఏమిటే ఆ వెడియా?"

చటుక్కున నాలుక కరుచుకుని రాజేశ్వరి—"వెడియా అంటే. . .పెద్ద వెడియా ఏం కాదు. . . మరేమో... ఇలా రెండో పెళ్ళికి తయారయ్యే మువలాళ్ళెంత మంది దేశంలో ఉన్నారో చూద్దామని" అని కమ్మేసింది రాజేశ్వరి.

ఆ తరవాత వాళ్ళు పెళ్ళిళ్ళు, ఆశయాలు, కట్నాలు టాపిక్ మీద చాలా సేపు చర్చించుకున్నారు.

పన్నెండు గంటల ప్రాంతంలో అంతా వచ్చుతూ, పలుతూ భోజనం చేశారు. భోజనా లనంతరం శేషాద్రి సుశీల ఫస్టులో పాసైనందుకు ఒక బ్రాన్సిస్టర్ రేడియో, ఒక బంగారు నెక్లెస్ ప్రెజెంట్ చేశాడు. సుశీల ఆనందానికి పట్ట వగ్గాలు లేవు. స్నేహితులు ముగ్గురూ ఆ బహుమానాలు పట్టి పట్టి పరిశీలించారు.

సరోజనమ్మ మట్టుకు శేషాద్రితో వాదించింది.

"ఎందుకండీ, అనవసరంగా వెయ్యి తగలేశారు? ముందు ముందు చదువు ఖర్చులూ అవీ ఉన్నాయి గదా?"

"పోనీలే. సుశీల రేపు రెండు చేతులా సంపాదించిన రోజున ఈ గొణుగుడు దానికి జ్ఞాపకం చేసి నీకు సైన ఇవ్వకుండా చేస్తాను."

"ఆఁ. మవా మీకు మటుకు ఇస్తుందా? అంతా తీసుకుని పోయిం దాని మొగుడి చేతిలో పోస్తుంది."

సుశీల అందుకుంది: "ఏం కాదు. నే నసలు పెండ్లి చేసుకోను. అంతా నాన్నకే ఇస్తాను" అన్నది, శేషాద్రిని ఆప్యాయంగా నిమురుతూ.

"చూచావా? అది నా బిడ్డే" అంటూ శేషాద్రి సుశీల తల నిమిరాడు.

సీరియల్ — చివుకుల పురుషోత్తం

రెండు గంటలు కాగానే స్నేహితులు మాటినీకి బయలుదేరారు. సినిమా హాలు దగ్గర వీరికి చాలా మంది క్లాస్‌మేట్సు కలిశారు. అందరూ సంతోషంగా పరస్పరం అభినందించుకున్నారు.

సినిమా అరుగుతున్నది. అయినా, ఆడపిల్లలు రిజల్టును గురించీ, తప్పిన వారిని గురించీ, కాపీలు కొట్టిన వారిని గురించీ మాట్లాడుకుంటున్నారు. పాపాత్రుగా రాజేశ్వరి సినిమాలో లీనమైంది.

ఆ సినిమా కథలో ఇద్దరు కాలేజీ స్టూడెంట్సు ప్రేమించుకుంటారు. ఆ అమ్మాయికి కడుపొస్తుంది. కానీ, ఆ సంగతి అబ్బాయికి తెలియక పారిన్ వెళ్ళిపోతాడు. అమ్మాయి గర్భవతి అని తెలిసి, అమ్మాయి తల్లిదండ్రులు ఆమెను గెంటి వేస్తారు. తరవాత ఆమె ఎన్నో కష్టాలు పడి, ఒక పిల్లను కని, పెంచి పెద్ద చేస్తుంది.

రాజేశ్వరికి కండ్లవీళ్ళు ప్రవాహంగా కారిపోయాయి. తరవాత చిన్న పిల్ల పెద్దదై, తన తండ్రి దగ్గర కే ఉద్యోగానికి కుదురుతుంది. ఆ తండ్రీ బిడ్డలకు పరస్పరం తెలియదు. ఆ తండ్రికి మళ్ళీ పెళ్ళైనా, పాత ప్రేయసినీ, బిడ్డను తలుచుకుని క్రుంగి పోతుంటాడు. తరవాత కథ అనేకమైన మలుపులు తిరిగి తండ్రీ బిడ్డలు కలుస్తారు కానీ, తండ్రి మొదటి ప్రేయసి చనిపోతుంది.

సినిమా అయిపోయింది. అందరూ ఉత్సాహంగా ఇంకో హిందీ సినిమాకు పోదా మన్నారు. సినిమా చూడగానే రాజేశ్వరి మనస్సు అల్లకల్లోలమైంది. తనింక ఇంటికి వెళతానని, తలనొప్పి చాలా ఎక్కువగా ఉందనీ చెప్పింది. ఎట్టకేలకు సుశీల, కమల రాజేశ్వరిని ఇంటి దగ్గర డ్రాప్ చేసి కార్లో వెళ్ళిపోయారు.

రాజేశ్వరి ఇంటికెళ్ళి మంచం వేసుకొని పడుకొంది. తులసమ్మ ఆదుర్దాగా రాజేశ్వరిని పరిశీలించి జ్వరం లేదని తెలుసుకొని ఇంత ఉప్పు, మిరపకాయలు దిష్టి తీసి పోయి వంటపనిలో మునిగిపోయింది.

రాజేశ్వరి ఆలోచనా ప్రవాహంలో కొట్టుకొని పోయింది. సినిమాలో చూపిన తండ్రి పాత్ర తన హృదయాన్ని వక్కలు చేసింది. 'ఒక తండ్రి ఆ పవోద్రేకంలో ఒక స్త్రీతో సంబంధం పెట్టుకొని విధి వశాత్తూ మరో స్త్రీని పెండ్లి చేసుకొన్నా, తన మొదటి బిడ్డపై అంత మమకారాన్ని కలిగి ఉంటాడా? ఆ తీరని మమకారం అతని జీవితాన్ని అస్తవ్యస్తం చేయగలుగుతుందా? లేక ఇది కేవలం కని చమత్కృతా? తల్లికే బిడ్డయం దంత ప్రేమ ఉంటుంది కానీ, తండ్రికి ఉంటుందా? అలాకాక ఆ సినిమాలో తండ్రి కావాలనే ఆ స్త్రీని వంచించి, ఆమెకు బిడ్డను కని ఉంటే అంత బాధ పడేవాడా? పడవచ్చు. అలాటి సినిమా కథలూ, నవలలూ కూడా వచ్చాయి. పశ్చాత్తాపంతో ఇంకా పోరాడుచూ దహించుకొని పోయిన తండ్రి పాత్రలు గల నవలలను తను చదివింది. కానీ, ఈ రోజున ఈ సినిమా కథ తన హృదయంలో ఇంత కల్లోలం ఎందుకు రేపిందో అర్థంకాలేదు.

సుశీల తండ్రిని చూస్తే తనకు గుండెల్లో చేయి పెట్టి కలచినట్లయింది. తన తండ్రి కూడా ఇప్పుడు తమ ఫస్ట్ క్లాసులో పాసైనందు కెంత సంతోషించి ఉండేవాడు! తన తండ్రి పేదవాడైనా పరవాలేదు. సుశీల తండ్రి లాగా ట్రాన్సిస్టర్, నెక్లేస్ లేకపోయినా పరవాలేదు. కమల తండ్రి వలె తన తల నిమిరి తన బిడ్డ ఇంత తెలివైనదని గర్వించే తండ్రి ముఖంలోకి ప్రేమగా చూడగలిగితే ఎంత అదృష్టం! మనస్సు కెంత హాయి! తన కెందుకు లేకపోవాలి ఈ హాయి? తండ్రి ప్రేమకు తనెందుకు వోచుకోలేదు? తన తండ్రి దుర్మార్గుడా? అయినా, నేను పలానా అని తెలిస్తే ఎలా ఉంటుంది ఆయన ముఖ కవళిక? ఒకప్పుడు తండ్రి కనిపిస్తే చంపి పారవేయవలెనన్నంత కోపం తనకుంది. ఇప్పుడెలా అంటే. అయితే, తను తండ్రిని నిజంగా చంపదు. మాటలతో అతని క్రూరత్వాన్ని చంపుతుంది. తను పెట్టిన చీవాట్లకు తల వాచి, "అమ్మా! నన్ను క్షమించు, తల్లీ, రా. నా బిడ్డను నన్ను కౌగలించుకోనీ. రా, అమ్మా" అని ఆయన అంటే తనేం చేస్తుంది? ఛీ అని వెను దిరిగి పోగలదా? పశ్చాత్తాపపడిన తండ్రిని వదల గలదా? లేదు. వెంటనే ఆయన గుండె కతుక్కుని పోయి ఏడుస్తుంది. చచ! అలాటి మగవాణ్ణి క్షమించగూడదు. అంతే.

అమ్మో—నా నాన్న నెందుకు క్షమించకూడదూ? ఏదో తప్పు జరిగిపోయింది. ఇంకా వైషమ్యా లెందుకు? అమ్మ అయినా ఆయన్ను రోజూ తిట్టుకొంటూ ఇలా పడి ఉంటే అర్థం ఏమిటి? పోనీ, ఆయనకు రెండో భార్యగా ఉండరాదా? ఏమో? కొన్నాళ్ళకైనా అమ్మ క్షమించమని నాన్న వడుగుతుందేమో?

ఏమైనా సరే, తన తండ్రి ఎవరో, ఏమిటో తెలుసుకోవాలి. అమ్మ ఎందుకు చెప్పదు? నే వాయన్ని వంపేస్తానా? అంటే అమ్మకు ఏ మూలో నాన్న అంటే ప్రేమ ఉందా? ఉంటే ఇంటి ముందు కొచ్చి క్షమించమన్న వాణ్ణి ఎందుకు క్షమించలేదు? ఇక క్షమించదా? ఆమె క్షమించినా, క్షమించకపోయినా తన తండ్రి ఎవరో తను తెలుసుకొని తీరాలి. సుశీల తండ్రి ప్రయోజకుడు, కమల తండ్రి అప్రయోజకుడు. అయినా, వా రిద్దరూ తండ్రులను ప్రేమిస్తున్నారు. తన తండ్రి దుర్మార్గుడూ, నీచుడూ కావచ్చు. అయినా, కూతురును ప్రేమించలేదా? తన తండ్రి, తలియందు దుర్మార్గుడు. తనకేం తెలియదే ఆయన దుర్మార్గం? తను పుట్టాక ఇంటి కొచ్చాడని అమ్మ చెప్పింది కదా? అంటే అమ్మ ఒప్పుకొని ఉంటే అమ్మ దృష్టిలో ఎలాగున్నా తన్ను బిడ్డలాగా ప్రేమించేవాడా? అవును, అంతే అయి ఉండాలి. లేకుంటే తను ఇంటి కెందు కొస్తాడు? బహుశః సినిమాలో లాగా ఆయన కూడా ఏదైనా బలవత్తర పరిస్థితులలో పడిపోయి తమ్ము దగ్గరకు తీసి ఉండకపోవచ్చు. ఏమైనా సంగతులు తెలియవు కదా? సరే, ఇక తెలుసుకొంటాను. అమ్మ దగ్గర మారాం చేసి అయినా తన తండ్రి పేరేమిటో, ఇంటి పేరేమిటో కనుక్కోవాలి. తను ఇంతవరకూ తల్లి ఇంటి పేరు మీదే ఉంటున్నది. ఎంత అసహ్యం! తన తండ్రి ఇంటిపేరైనా పెట్టుకోలేని తన వ్యక్తిత్వపు విలువ ఏమిటి? ఎంత దుష్టుడైనా, ఎంత నీచుడైనా తన దేహంలో ఆ తండ్రి రక్తం ప్రవహిస్తున్నది. ఆ రక్తం విలువ ఏమిటో, అతి మంచివో చెడ్డవో తనకు తెలియకపోతే ఈ వస్సెన్నుతో తను దహించుకొనిపోతుంది!

ఇలా ఆలోచిస్తున్న రాజేశ్వరి చివాలున లేచి వంటింట్లో పొయ్యి దగ్గర కూర్చుని అన్నం తినుచున్న తల్లి దగ్గర కూర్చుంది.

(సశేషం)

— తటవర్తి రామచంద్రరావు

"నే నీ పని చెయ్యలేను!"

". . ."

"నీకున్న అవకాశం ఉంటే ఈ పిటికి నేనే ఆ పని చేద్దును. . ."

"దైవ ద్రోహం. . ."

"పిచ్చివాడా! మమ్మల్ని పుట్టించిన వాడే నిన్నూ పుట్టించాడు! ను వ్వెలా బతకవలసి ఉందో ఎప్పుడో నిర్ణయించి ఉంటాడు. ఇంక ఇది చెయ్యకూడదు, ఇది చెయ్యవచ్చు అన్న మీమాంస నీ కనవసరం. నిన్ను బతుకు తెరువు చూసుకోవద్దని నీ దేవుడూ చెప్పడు."

"ఊహుఁ! తెల్లారేసరికి గుళ్ళో దేవుడు మాయమైతే ప్రజలంతా పాపకారాయ పోపేస్తారు!"

"ఆ దేవుడే ఎవరి బుర్రలోనో ఏదో ఒక ఉపాయం పుట్టిస్తాడు. దేవుడు లేకుండా దేవాలయాన్ని అలాగే ఉంచరు. అంతా కూడగట్టుకుంటారు. మరో విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుంటారు. ముందు నీ గురించి నువ్వు ఆలోచించుకో!"

"గురు ద్రోహం. . ."

"ఏవ రా గురువు? పూజారిగారేనా! ఆయన చేతి కింద ఇన్నేళ్ళనుంచి పని చేస్తున్నావు. దక్షిణ డబ్బులు విదవడం తప్ప. . . నీ కెప్పుడయినా పెద్ద మొత్తాలు ముట్టాయా? ఇలా ఎంత కాలం బండ చాకిరీ చేస్తావు? ఒక్క రాత్రి. . . కష్టపడు. . . ఒక్క గంట శ్రమ పడు. . . ఒకటి కాదు, రెండు కాదు, పది వేలు! నీ బతుకంతా కష్టపడినా అంత డబ్బు ఒక్కసారి చూడలేవు. . . ఆలోచించు మరి!"

"లాభం లేదు. . ."

"నువ్వు వినకపోతే నీకే లాభం లేదు. . . ఆ విగ్రహం ఎలాగూ గుడి విడిచి వెళ్ళిపోవటం ఖాయం. నువ్వు వినకపోతే మా వాళ్ళు మరో మార్గం ఎలాగా చూస్తారు. . . నువ్వు ఓ వెయ్యి వేశావా, దాంట్లో వాటా ఉంటుంది. లేకపోతే. . ."

"అంత పని చెయ్యకండి. మహా పాపం. . ."

"వెర్రివాడా! వేలు వచ్చి ఒళ్ళో వాలుతుంటే ఇంకా పాపం పాపం అంటూ కూర్చుంటా వేమిటి? కావాలంటే, తరవాత ఆ డబ్బులో కొంత ఖర్చు పెట్టి శాంతి చేయించుకో!"

"తప్పు లేదంటావా?"

"లేదు. . . బతుకు తెరువు చూసుకోవటంలో తప్పు లేదు."

"తరవాత పట్టు పడితే పోలీసులు ప్రాణాలు తోడేస్తారు."

"నీ కా భయం అక్కర్లేదు ... నిన్ను ఎవరికీ దొరకని చోటుకి చేర్చే భారం మాది."

"మరి, మరి. . ."

"ఇంకే సందేహాలు పెట్టుకోకు! ఊఁ అను."

"మరి మీ వాళ్ళెప్పుడు వస్తారు?"

". . .నీదే ఆలస్యం! ఈ రాత్రికే రప్పిస్తాను."

"సరే, రాత్రి పది గంటలకి గుడి వెనక ప్రహరీ దగ్గిర ఉండండి. . ."

"మరో గంట ఆగితే మంచిదేమో!"

"మా గురువుగారికి అనుమానం కలగకూడదంటే ముందలుతేనే మంచిది!"

"మంచిది. . . బుర్ర ఉన్న వాడివే!"

• • •

"ఇంత రాత్రి వేళ గుడికి ఎందుకు, నాయనా!"

"ఏమిటో! ఈవేళ మనస్సులో ఏదో గుబులుగా ఉందండీ! ఓ గంట సేపు దేవ దేవుని ధ్యానించుకు వద్దామని!"

"నీ మనస్సులో ఉన్న బాధేమిటో చెప్పు, బాబూ?"

". . ."

"నీకు తండ్రిలాంటి వాడిని! నా దగ్గిర సంకోచించకు!"

"మీ రింతగా చెప్పాలా, గురువుగారూ! నా బాధ నాకే సరిగా అర్థం కావటం లేదు. మ